www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 20 మే 2025

ఎపి ఇఎపి సెట్ పరీక్షలు ప్రారంభం

తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎపి ఇఎపి సెట్ ప్రవేశ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. రెండు షిఫ్టులకు గాను ఒక్క షిఫ్టుకు వంద మంది చొప్పున కేటాయించగా ఉదయం జరిగిన మొదటి షిఫ్ట్‌లో 13 మంది, మధ్యాహ్నం జరిగిన రెండో షిఫ్ట్‌లో ముగ్గురు గైర్హాజరయ్యారని కళాశాల పరీక్షల కన్వీనర్, టెక్నాలజీ సెంటర్ హెడ్ ఎన్.గోపాలకృష్ణమూర్తి చెప్పారు. 19, 20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుకు సంబంధించి ప్రవేశ పరీక్షలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయం చూపేదెప్పుడో..!

బొండాడలో ఇళ్లు తొలగించడంతో కనిపిస్తున్న శిథిలాలు

బొండాడలో ఇళ్ల తొలగింపుతో రోడ్డున పడ్డ 28 కుటుంబాలు
5 కిలోమీటర్ల దూరంలో 20 కుటుంబాలకు స్థలాలు
మరో ఎనిమిది కుటుంబాల ఊసే కరువు

ప్రజాశక్తి - కాళ్ల

రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే ఆ కుటుంబాలు రోడ్డునపడ్డాయి. సుమారు రెండున్నర నెలలుగా ఆయా కుటుంబాలు అద్దె ఇళ్లలో మగ్గుతూ తీవ్ర ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇదీ బొండాడ ప్రధాన రహదారిని ఆనుకుని సుమారు 40 సంవత్సరాలుగా జీవిస్తున్న పేద కుటుంబాల జీవన వేదన.

ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజు ఆదేశాలతో అధికార యంత్రాంగం కాల్వలు, బోదె గట్లపై ఉన్న ఇళ్లను తొలగిస్తున్న సంగతి తెలిసిందే. ఆ క్రమంలో బొండాడలో ప్రధాన రహదారిని ఆనుకుని సుమారు 40 సంవత్సరాలుగా ఇళ్లు వేసుకుని జీవిస్తున్న ఇళ్ల తొలగింపును మార్చి రెండో తేదీన అధికారులు చేపట్టారు. దీంతో 24 ఇళ్లలో నివాసముంటున్న 28 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వారిలో అత్యధిక ఎస్‌సి, ఎస్‌టి, బిసి సామాజిక తరగతులకు చెందిన నిరుపేదలే కావడం గమనార్హం.

ఈ కుటుంబాలల్లో సుమారు 18 మందికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో లక్ష్మీనరసింహపురంలో నివాస యోగ్యం కాని స్థలాలు చూపి, పట్టాలిచ్చారు. మిగిలిన పది కుటుంబాలకు రాజకీయ కారణాలతో మొండిచెయ్యి చూపించినట్లు అప్పట్లో ప్రచారం సాగింది. అయితే 18 కుటుంబాలకు పట్టాలు సుదూర ప్రాంతంలో ఇవ్వడం, పైగా అక్కడ స్థలం నివాసయోగ్యంగా లేకపోవడంతో ఆ కుటుంబాలు అక్కడ ఇళ్లు నిర్మించుకునే ప్రయత్నం చేయలేదు. నాటి నుంచి మొన్నటి వరకూ వారంతా స్వగ్రామం బొండాడలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వచ్చారు. అయితే ఆవేమీ పట్టని పాలకులు గత మార్చి రెండో తేదీన పోలీసు బందోబస్తు నడుమ బలవంతంగా పేదల ఇళ్లన్నీ తొలగించారు. దీంతో మొత్తం 28 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వారంతా గ్రామంలోనే మూడు వేల నుంచి ఐదు వేల వరకూ అద్దె చెల్లించి అద్దె ఇళ్లలో ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. నాటి నుంచి నేటి వరకూ పేదల తరపున సిపిఎం రంగంలోకి దిగి బాధిత కుటుంబాలన్నింటికీ తక్షణం స్థానికంగా ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని పోరాడుతోంది.

లక్ష్మీనరసింహపురం కేటాయించిన ఇంటి స్థలాలు రద్దు చేసి బొండాడలోనే స్థలాలు కేటాయించాలని 18 పేద కుటుంబాలు కోరుతున్నాయి.

బొండాడలోనే ఇళ్ల స్థలాలివ్వాలి

తాడేపల్లి చంద్రకుమారి, బొండాడ

బొండాడ గ్రామంలో ప్రభుత్వ పోరంబోకు స్థలంలో ఉన్న 24 ఇళ్లను రెండు నెలల క్రితం తొలగించారు. ఇళ్ల తొలగింపుతో 28 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలోని లక్ష్మీ నరసింహపురంలో 18 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. పది మందికి ఇవ్వలేదు. కేటాయించిన స్థలం నివాసానికి అనువుగా లేదు. బొండాడ గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటూ నెలకు రూ.నాలుగు వేలు అద్దె చెల్లిస్తున్నాం. లక్ష్మీ నరసింహపురంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేసి బొండాడలోనే ఇళ్ల స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

ప్రత్యామ్నాయం చూపాలి

కందుల లీలాకుమారి, బాధితురాలు, బొండాడ

ఇళ్లు తొలగించడంతో నెలకు రూ.5 వేలు అద్దె చెల్లించాల్సి వస్తోంది. బొండాడలో కేటాయించకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఇళ్ల స్థలాలిచ్చారు. అవేమీ ఇళ్లు కట్టుకునేందుకు అనువుగా లేదు. ఇప్పటికైనా వాటిని రద్దు చేసి బొండాడలోని ప్రభుత్వ పోరంబోకు స్థలంలో పట్టాలు ఇవ్వాలి. లేదా బొండాడలోనే ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

వర్ధంతి కార్యక్రమాల్లో నేతలు

వీరవాసరం : నవుడూరులో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - భీమవరం

పుచ్చలపల్లి సుందరయ్య విద్యార్థి దశలోనే స్వాతంత్రోద్యమం, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, పశ్చిమగోదావరి జిల్లాలో అరెస్టు అయ్యారని సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం స్థానిక మెంటేవారితోటలో సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించారు. సుందరయ్య చిత్రపటానికి సీతారాం, గోపాలన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడారు. జిల్లాలో ఉద్దరాజు రామంతో కలిసి పార్టీని స్థాపించారన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణా సాయుధ పోరాటంలో మల్లుస్వరాజ్యం, చంద్ర రాజేశ్వరరావు, మాకినేని బసవపున్నయ్య, మోటూరి హనుమంతురావుతో కలిసి ప్రధాన భూమిక పోషించారన్నారు. సుందరయ్య సిపిఎం మొట్టమొదటి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడారు. దక్షిణ భారతదేశం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత విడత ప్రజల విముక్తి ప్రదాత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. ఆయన బాల్యంలోనే ప్రజల జీవితాల మధ్య అంతరాలను గుర్తించారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డి.కళ్యాణి, ఎం.వైకుంఠరావు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, డేగల నాగు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

వీరవాసరం : పోరాటాలే కాదు సేవా దృక్పథం కూడా అలవర్చుకోవాలని సుందరయ్య బోధించేవారిని సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా నవుడూరు సెంటర్లో సోమవారం మజ్జిగ చలివేంద్రాన్ని సీతారాం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఆయన ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. భీమవరంలో ఆసుపత్రి నిర్వహించడం ద్వారా పేదలకు వైద్య సదుపాయం అందిస్తున్నామని, సుందరయ్య పేరుతో అనేక ప్రాంతాల్లో చలివేంద్రాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, ఎం.ఆంజనేయులు, కేతా జ్యోతిబస్సు, నారాయణమూర్తి, బాబూరావు, రాము, లింగం సత్యనారాయణ కిలాడి సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే పెర్కిపాలెంలో సిపిఎం మండల కార్యదర్శి బొర్ర అలమహారాజు ఆధ్వర్యంలో సుందరయ్యకు నివాళులర్పించారు. కార్యక్రమంలో బొక్కా కూర్మారావు, బొక్క మణి, గుండు బోయిన ఏసు పాల్గొన్నారు.

గణపవరం : పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. జల్లికాకినాడలో సుందరయ్య వర్ధంతి సభ జరిగింది. సభకు వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షులు సోడదాసి సంజీవిరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి కూలీలు మేడేపల్లి సుబ్బారావు, బి.నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పెచ్చెట్టి నరశింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరాలశెట్టి రామకృష్ణ, పివిఆర్.సుబ్రహ్మణ్యం, సోడదాసి నాగమణి, ఎ.లక్ష్మి, కాంతం వెంకట రాంబాబు పాల్గొన్నారు. గణపవరం, కేశవరం గ్రామాల్లో సభలు జరిగాయి. ఎం.పెంటారావు, చిన్నం చిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రధాన పాత్ర పోషించిన వ్యక్తి సుందరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ స్థానిక సుందరయ్య భవనంలో జవ్వాది శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి దశ నుండే అనేక ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తి అని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో పచ్చిపులుసు గోవిందు, జవ్వాది శ్రీను, ధనాల వెంకట్రావు, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, వర్రి అప్పారావు, దేశంశెట్టి సతీష్, కర్రి సాయిరెడ్డి, యడవల్లి వెంకట దుర్గారావు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

తణుకులో..

ఇరగవరంలో..

పాలకోడేరులో..

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ తాడేపల్లిగూడెం రైల్వే గూడ్స్ షెడ్ వర్కర్స్ యూనియన్ వద్ద జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి యూనియన్ అధ్యక్షులు సత్తి కోదండరామిరెడ్డి, జిల్లా సిపిఎం నాయకులు కర్రీ నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. చిర్ల పుల్లారెడ్డి, కర్రి సాయిరెడ్డి, కర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఆడపా ఆంజనేయులు, కె.సుబ్బిరెడ్డి, నారాయణ, బుద్దాల నాని, ఎం.పుత్రయ్య, వెంకట్రావు పాల్గొన్నారు.

తణుకు : స్వాతంత్ర సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శ మార్గాన్ని నేటి పాలకులు ఆచరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ప్రతాప్ అన్నారు. సుందరయ్య వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల భవనం వద్ద, రైల్వే స్టేషన్ రోడ్డు, సజ్జాపురం వైఎస్ఆర్ పార్కు వద్ద నిర్వహించారు. అన్ని సభల వద్దా మజ్జిగ, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ప్రతాప్ మాట్లాడుతూ ప్రజలను ఎలా ప్రేమించాలో సుందరయ్యను చూసి ప్రతి రాజకీయ నాయకుడూ నేర్చుకోవాలన్నారు. గార రంగారావు, ఆకుల శేషుబాబు, సింగులూరి సత్యనారాయణ, భాస్కరరావు, రాజు, హర్షిత, పరిమి సూరిబాబు, పి.చంద్రరావు, నాగేంద్రకుమార్, పెద్దిరాజు పాల్గొన్నారు.

తణుకు : సుందరయ్య ఆశయాలను పార్టీ సభ్యులందరూ ఆచరించాలని సిపిఎం సెక్రటేరియట్ సభ్యులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. ఇరగవరం మండలంలోని కొత్తపాడు, యర్రాయిచెరువు గ్రామాల్లో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేతా గోపాలన్ మాట్లాడుతూ అనేక సంఘాలు ఏర్పాటు చేసి వ్యవసాయ కార్మికుల సమస్యలపై పోరాడిన నాయకుడు సుందరయ్య అని కొనియాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామన మునిస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం సభ్యులు కోటేశ్వరరావు, జంపనబోయిన విజయలక్ష్మి, కనికేశ్వరరావు, కొప్పిశెట్టి జనార్ధన్, అరుణకుమారి, గుబ్బల ముత్యాలు, జక్కంశెట్టి గంగాధరరావు పాల్గొన్నారు.

ఆకివీడు : పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నీడన పుచ్చలపల్లి సుందరయ్య వంటి ఎందరో మహనుభావులు చేసిన పోరాటం, త్యాగ ఫలితమే నేడు సిపిఎం వైభవంగా నిలిచిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం తెలిపారు.

తాడేపల్లిగూడెంలో..

సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ ఏరియా కార్యదర్శి కె.తవిటినాయుడు అధ్యక్షతన జరిగిన సభలో బలరాం మాట్లాడారు. ఎందరో కార్మిక, కర్షక, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు పెంకి అప్పారావు, డి.లక్ష్మి, సందకు ఉదయ్‌కుమారి, బి.కళ్యాణి, డి.రవితేజ, బివి.వర్మ, బి.రాంబాబు, జి.ధనుష్, కార్యకర్తలు లావణ్య, సూరిబాబు, ఎస్‌కె.బాజీ, బి.సుబ్బారావు, ఎల్.బలరాం, బత్తుల అప్పారావు, జి.ఈశ్వరరావు, ఎన్.సత్యం పాల్గొన్నారు.

పెంటపాడు : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ పెంటపాడు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబూరావు, పెంటపాడు మండల కన్వీనర్ సిరపరపు రంగారావు పూలమాలవేసి నివాళులలర్పించారు. నాయకులు మాట్లాడుతూ సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడులో భూస్వామి కుటుంబంలో జన్మించారని, విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీ భావాల వైపు ఆకర్షితులయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.అనూరాధ, ముళ్ల సీత సరస్వతి, దూలం ప్రసాద్, బంకురు నాగేశ్వరరావు, కరక వెంకటరావు, సన్యాసిరావు, జనార్దన్‌రెడ్డి, రాము, బాలాజీ, శివ, దుర్గ శ్రీను, బాలాజీ పాల్గొన్నారు.

పాలకొల్లు : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళని మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజగోపాల్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో నిర్మాణం కోసం పనిచేశారన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ జవ్వాది శ్రీనివాస్, చల్లా సోమేశ్వరరావు, వై.అజయ్ కుమార్, తిరుమాని శ్రీనివాస్, సత్యనారాయణ, ఎస్.పురుషోత్తం, రాములు పాల్గొన్నారు.

పాలకోడేరు : పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్షకులు సమస్యలపై ఐక్య పోరాటాలు చేసి పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అన్నారు. పాలకోడేరు ఎఎస్ఆర్.నగర్‌లో సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి గోపాలన్ మాట్లాడారు. నేటి రాజకీయాల్లో సుందరయ్య వంటి నాయకులు ఎవరూ లేరన్నారు. కార్యకమంలో సిపిఎం మండల కార్యదర్శి శేషాపు అశ్రియ్య, నాయకురాలు దున్న మరియమ్మ, మెట్ట రామారావు , బంగారయ్య, నాగరాజు, వెంకటేశ్వరరావు, ఏ ఎస్ ఆర్ నగరవాసులు, స్థానిక ప్రజానీకం పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం పిలుపునిచ్చారు. విస్సాకోడేరులో నిర్వహించిన వర్ధంతిలో సుందరయ్య చిత్రపటానికి బలరాం నివాళులర్పించి మాట్లాడారు. కలిదిండి గోపాల్‌రాజు, వెంకన్న, కార్యకర్తలు స్థానికులు కార్మికులు పాల్గొన్నారు. మోగల్లు, పెన్నాడ, శృంగవృక్షం గ్రామాల్లో సిపిఎం మండల కార్యదర్శి శేషాపు అశ్రియ సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. వేండ్రలో సిపిఎం సీనియర్ నాయకులు తాడి రామారావు నివాళులర్పించారు. కడలి అప్పారావు, పి.వెంకటస్వామి, టి.వెంకన్న, వాసు, ఎస్.సుబ్బారావు, రాంబాబు, కృష్ణ, శ్రీను, రామ్మోహన్‌రావు, శ్రీరాములు, కనకమ్మ, సాయి లక్ష్మి, సాయి ప్రియ పాల్గొన్నారు.

ఆకివీడులో..

పెంటపాడులో..

పాలకొల్లులో..

గణపవరంలో..

ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి


ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆవరణలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జెసి టి.రాహుల్ కుమార్‌రెడ్డి, డిఆర్‌ఒ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు 172 అర్జీలు స్వీకరించారు. తాను 209 చదరపు గజాల స్థలం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని, నా స్థలం నుండి గ్రామపంచాయతీ సిసి రోడ్డు వరకు దారి మార్గం ఉందని చుట్టుపక్కల వారు మాకు దారి ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, మా భూమి సర్వే చేసి మార్గం ఏర్పాటు చేయాలని పోడూరు మండలం రావిపాడు గ్రామానికి చెందిన బొమ్మిడి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. తనకు 50 సెంట్లు భూమి ఉందని, అందులో 40 సెంట్లు భూమి అమ్ముకున్నానని ఇంకా 10 సెంట్లు భూమి ఉందని ఆ భూమి వేరే సర్వే నంబర్లో కలిసిపోయిందని, సర్వే చేసి 10 సెంట్లు భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని గణపురం మండలం వల్లూరు గ్రామానికి చెందిన ముచ్చర్ల వీరస్వామి అధికారులను వేడుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పలు పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్షించారు. కాలువలు, డ్రెయిన్లను ఆక్రమించి గుడులు నిర్మించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ కె.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, డిఎం సివిల్ సప్లయిస్ టి.శివరామ ప్రసాద్, డిఎంఅండ్‌హెచ్ఒ జి.గీతాబాయి, అధికారులు పాల్గొన్నారు.

యలమంచిలి ఎంపిపిగా ధనలక్ష్మి


ఎంపిపిగా ఎన్నికైన ధనలక్ష్మితో సభ్యులు

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి మండల పరిషత్ ఉపఎన్నిక సోమవారం సజావుగా జరిగింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి, డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు పర్యవేక్షణలో ఎంపిపి ఎన్నికలు నిర్వహించారు. వైసిపి ఎంపిటిసి సభ్యులు 12 మంది హాజరు కాగా ఏనుగువానిలంక ఎంపిటిసి ఇనుకొండ ధనలక్ష్మిని ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి అప్పారావు, ఎంపిడిఒ ప్రేమాన్విత ఎంపిపి నియామక పత్రాన్ని ధనలక్ష్మికి అందజేశారు. అనంతరం ఎంపిపి ధనలక్ష్మిని నరసాపురం మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాద్‌రాజు, ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి యడ్ల తాతాజీ, వైసిపి రాష్ట్ర నాయకులు, చిలుకూరి కుమార్ దత్తాత్రేయ వర్మ, వైసిపి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రాజు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ఎంపిటిసిలను కూటమి ప్రభుత్వం ప్రలోభాలకు గురిచేసి లొంగదీసుకొని అప్రజాస్వామికంగా గెలుపొందాలని చూసిందని, వైసిపి సభ్యులు నీతి వైపు నిలబడి ఎవరికీ అమ్ముడు పోమని నిరూపించారని కొనియాడారు. వైసిపి నాయకులు చెల్లెం ఆనంద ప్రకాష్, పాలకొల్లు జెడ్‌పిటిసి నడపన గోవిందరాజులు, నాయుడు, పొత్తూరి బుచ్చిరాజు, వైసిపి పాలకొల్లు పట్టణాధ్యక్షులు కోరాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అత్తిలి ఎంపిపిగా సూర్యారావు

ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న సూర్యారావు

ప్రజాశక్తి - తణుకు

అత్తిలి ఎంపిపి పీఠం కూటమి కైవసం చేసుకుంది. తీవ్ర ఉత్కంఠ పరిస్థితుల మధ్య జరిగిన ఈ ఎన్నికల్లో ఊహించినట్లుగానే కూటమి ఖాతాలో ఎంపిపి, వైస్ ఎంపిపి పదవులను వేసుకుంది. అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు, వైస్ ఎంపిపి కొనకళ్ల విజయనిర్మల ప్రమాణస్వీకారం చేశారు. తొలుత ఎన్నికల అధికారి సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో కూటమి తరపున ఎంపిపి అభ్యర్థిగా నిలిచిన మక్కా సూర్యారావుకు 11 మంది ఎంపిటిసి సభ్యులు మద్దతు తెలియజేయగా వైసిపి అభ్యర్థిగా బరిలో ఉన్న రంభ సుజాతకు 8 మంది ఎంపిటిసి సభ్యులు మద్దతు తెలిపారు. దీంతో ఎన్నికల అధికారి మురళీకృష్ణ ఎంపిపి అభ్యర్థిగా మక్కా సూర్యారావును ప్రకటించారు. అనంతరం వైస్ ఎంపిపిగా కొనకళ్ల విజయనిర్మలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు తమ ఎంపిటిసి సభ్యులను భయభ్రాంతుకు గురిచేశారని ఆరోపించారు. తమకు మద్దతు తెలియజేసేందుకు వచ్చిన ఎంపిటిసి సభ్యులను బలవంతంగా నిర్బంధించి భయపెట్టిన తీరు ఈరోజు నిరూపితమైందన్నారు.ఎంపిపి మక్కా సూర్యారావు, వైస్ ఎంపిపి కొనకళ్ల విజయనిర్మల అభ్యర్థిత్వాలను బలపరిచిన ఎంపిటిసి సభ్యులను ఎంఎల్‌ఎ అభినందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏలూరు డిఇఒ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలి

అభివాదం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

భీమవరం : ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, బదిలీల్లో డిమాండ్ల సాధన కోసం ఈ నెల 21వ తేదీన తలపెట్టనున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డిఇఒ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నేతలు స్పష్టం చేశారు. భీమవరం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి ఉద్యమాల ఐక్యవేదిక సన్నాహక సమావేశం ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పిఆర్‌విఎస్.సాయివర్మ అధ్యక్షతన నిర్వహించారు. యుటిఎఫ్, ఎస్‌టియు, పిఆర్‌టియు, ఎపిటిఎఫ్ 257, ఎపిటిఎఫ్ 1938, ఎపియుఎస్, ఎపి హెచ్‌ఎంఎ, వైఎస్ఆర్ టిఎ, ఎపిపిటిఎ సంఘాల నేతలు సమావేశంలో పాల్గొని రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. దీనిలో భాగంగా ఈ నెల 21న ఏలూరు డిఇఒ కార్యాలయ ముట్టడి, 23న సిఎస్‌సి విజయవాడ కార్యాలయ ముట్టడి కార్యక్రమాల నిర్వహణపై చర్చించడం జరిగింది. ఈ రెండు కార్యక్రమాలను ఉపాధ్యాయ సంఘాల నేతలు సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్.విజయరామరాజు, ఎకెవి.రాంభద్రం ఎపిటిఎఫ్-257 జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం, ఎపిటిఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి పివిఎస్ఎస్‌బి.రమణారావు, పిఆర్‌టియు ఇన్‌ఛార్జి అధ్యక్షుడు చలం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు గుత్తుల శ్రీనివాస్, యుటిఎఫ్ గౌరవాధ్యకులు పట్టాభి రామయ్య, యుటిఎఫ్ ఆర్థిక కార్యదర్శి క్రాంతికుమార్, జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

సారవ ఉప సర్పంచిగా కృపారావు

ఎన్నిక ధ్రువ పత్రాన్ని అందుకుంటున్న కృపారావు

ప్రజాశక్తి - నరసాపురం

సారవ గ్రామ ఉప సర్పంచిగా 10వ వార్డు సభ్యుడు, జనసేనకు చెందిన గన్నాబత్తుల కృపారావు ఎన్నికయ్యారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉపసర్పంచి ఎన్నికల అధికారి, యలమంచిలి ఇఒపిఆర్‌డి జెడివి ప్రసాద్ ఉప సర్పంచి ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. వార్డు సభ్యులు మేడిచర్ల అప్పారావు కృపారావు పేరును ప్రతిపాదించారు. బళ్ల శ్రీనివారావు బలపర్చారు. మొత్తం 10 మంది సభ్యులకు 8 మంది హాజరయ్యారు. పోటీలో మొల్లేటి వెంకట పెద్దిరాజు, కృపారావుకు చెరో నాలుగు రావడంతో సర్పంచి కైలా లావణ్య ఓటుతో కృపారావు ఎన్నికైనట్లు ఇఒపిఆర్‌డి ప్రసాద్ ప్రకటించి ఎన్నిక ధ్రువ పత్రాన్ని అందజేశారు. ఉప సర్పంచి ఎన్నిక ప్రక్రియను నరసాపురం రూరల్ ఎస్ఐ టి.వెంకట సురేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుమాని వర్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

'ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి'

ప్రజాశక్తి - నరసాపురం

పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 40 ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కార విధానం ద్వారా స్వీకరించిన అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల డివిజన్, అధికారులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఐదు అర్జీలు వచ్చినట్లు తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.యేసుబాబు తెలిపారు. టౌన్ ప్లానింగ్ సంబంధించి మూడు ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రెండు, మొత్తం 5 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్, అసిస్టెంట్ కమిషనర్, ఎంహెచ్ఒ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆచంట, ఆకివీడులో మినీ మహానాడు

ప్రజాశక్తి - ఆచంట

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్‌టి రామారావు ఏర్పాటుచేసిన టిడిపి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి అనతి కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో టిడిపి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ తెలిపారు. సోమవారం మృత్యుంజయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9 గంటలకు ఆచంటలోని కమ్మ కళ్యాణ మండపంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెనుమంట్ర, పెనుగొండ, పోడూరు, ఆచంట మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

పెనుమంట్ర : ఈనెల 20న మంగళవారం ఆచంట అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి టిడిపి మినీ మహానాడు ఆచంటలో నిర్వహిస్తున్నామని టిడిపి మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి(బుల్లా) తెలిపారు. ఉదయం 9 గంటలకు ఆచంటలోని కమ్మ కళ్యాణ మండపం ప్రాంగణంలో జరిగే నియోజకవర్గ స్థాయి మినీ మహానాడుకు మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అధ్యక్షత వహిస్తారని అన్నారు. టిడిపి గ్రామ, వార్డు స్థాయి నాయకులు, క్రియాశీల సభ్యులు, అభిమానులు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు.

ఆకివీడు: టిడిపి నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు మోటుపల్లి రామ వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

మినీ మహానాడును జయప్రదం చేయాలి
టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నరసాపురం

ఈనెల 21వ తేదీన నరసాపురంలో జరగనున్న మినీ మహానాడును జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే మినీ మహానాడు టిడిపి శ్రేణులు విజయవంతం చేయాలన్నారు. పట్టణంలోని 25వ వార్డు వీవర్స్ కాలనీలో మధ్యాహ్నం 3 గంటలకు జరగబోయే మినీ మహానాడుకు మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎంఎ షరీఫ్, ఎంఎల్‌సి పంచుమర్తి అనురాధతో పాటు మరికొంత మంది పార్టీ రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు ఎన్‌టి రామారావు విగ్రహం ఆవిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, పట్టణ కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, సంకు భాస్కర్ నాయుడు, అధికారి అనంత రామారావు, కొప్పాడ రవి, పాలూరి బాబ్జి పాల్గొన్నారు.

విప్ నాయకర్‌ను కలిసిన చాగంటి

ప్రజాశక్తి - నరసాపురం

ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్‌ను ఆయన స్వగృహంలో సోమవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణ(చిన్నా) మర్యాదపూర్వకంగా కలిశారు. డిసిఎంఎస్ ఛైర్మన్‌గా నియమితులైన మురళీకృష్ణ నాయకర్‌ను శాలువాతో సత్కరించారు. ఇచ్చిన పదవులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానన్నారు.

దారి సమస్యను పరిష్కరిస్తాం : తహశీల్దార్

పోడూరు : ప్రభుత్వ కాలనీలో వెంటనే దారి ఏర్పాటు సమస్యను పరిష్కరించాలని గత మూడు నెలల క్రితం జరిగిన ప్రజాచైతన్య సైకిల్ యాత్రలో భాగంగా సిపిఎం బృందం పోరాడుతున్న విషయం తెలిసిందే. అయితే పోడూరు మండల తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సోమవారం చంద్రరాజు చెరువుకి ఆనుకొని ఉన్న ప్రభుత్వ కాలనీకి దారి ఏర్పాటు సమస్యను రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. కాలనీ భూమి ఎంత విస్తీరణ, దారి నిర్మాణం, రైతుల వివరాలు తదితర విషయాలు ఆర్ఐ రాంబాబుని అడిగి తెలుసుకున్నారు. వెంటనే పీడీతో చరవాణి ద్వారా మాటాడారు. ఆయన స్పందించి దారి ఏర్పాటుకు అన్నీ సక్రమంగా చూడాలని తెలిపారు. దారి నిమిత్తం రైతులకు రూ.20 లక్షలు ఇవ్వాల్సి ఉండగా త్వరలోనే అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో మాట్లాడుతూ 15 రోజుల్లో దారి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం పోడూరు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు, పిల్లి ప్రసాద్, బూరాబత్తుల వెంకట్రావు మాట్లాతూ దారితోపాటు కాలనీలో రోడ్లు, తాగునీరు, డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. గ్రామ సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు మాట్లాడుతూ త్వరలోనే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు రుద్రరాజు రమేష్‌రాజు, విఆర్ఒ, రెవెన్యూ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు పరిష్కరిస్తున్నాం : తహశీల్దార్

మొగల్తూరు : ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని తహశీల్దార్ కె.రాజకిషోర్ తెలిపారు. మండలంలోని పేరుపాలెం నార్త్ గ్రామంలో అడబాల వెంకట నాయుడుకు చెందిన పెంకుటింటిలో అటక పైభాగమున విషపు తీగలు ఉన్నాయని గత సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదుపై అధికారులు సోమవారం పరిష్కరించారు. సీతారాంపురం నుంచి ప్రయివేటు వ్యక్తులతో విషపు ఈగల గూడిపై మందును పిచికారీ చేయించి ధ్వంసం చేసామ తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి, ఇఒపిఆర్‌డి మేడిద నవీన్‌కిరణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్.దుర్గాప్రసాద్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నేరాలు - ఘోరాలు

ఆచంట : మండలంలోని కోడేరులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పాలకొల్లు గ్రామానికి చెందిన యువకుడు గెడ్డం సన్నీబాబు(18) అక్కడికక్కడే మృతిచెందగా పెనుమంచిలి గ్రామానికి చెందిన ఎన్నాబత్తుల సత్యనారాయణ, కృష్ణకుమారి దంపతులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని 108లో మెరుగైన వైద్యసేవ నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆచంట ఎస్ఐ బి.వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉండి కాలువలో గుర్తుతెలియని మృతదేహం

గణపవరం : మండలంలోని ఉండికాలవలో పిప్పర దుర్గమ్మ గుడివద్ద ఉన్నరేవులో గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు పిప్పర విఆర్ఒ శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గణపవరం ఎస్ఐ ఎం.మణికుమార్ వెళ్లి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం ఎస్ఐ మణికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పిప్పర నుంచి భీమవరం వెళ్లే రహదారి వద్ద ఉన్న దుర్గమ్మ గుడివద్దగల రేవులో గుర్తుతెలియని మగ శవం ఉన్నట్లు చెప్పారు. అతనికి 60 ఏళ్లు ఉండవచ్చునన్నారు. మృతుడు వివరాలు ఎవరికైనా తెలిస్తే గణపవరం పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

బెల్ట్ షాప్ నిర్వాహకుని అరెస్ట్

తాడేపల్లిగూడెం : బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సిఐ ఇ.స్వరాజ్యలక్ష్మి తెలిపారు. ఎక్సైజ్ పరిధిలో సోమవారం ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు మురళీమోహన్, దొరబాబు, సిబ్బంది కలసి మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 07 డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలను స్వాధీనపరుచుకుని, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి

కాళ్ల : కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కాళ్ల

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని కొలనపల్లిలో సోమవారం నిర్వహించారు. కొలనపల్లి గ్రామంలో ఉపాధి పనుల వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్యకి నివాళులర్పించారు. ఉపాధి కార్మికులకు మజ్జిగ పంపిణీ చేసి ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు.

తాడేపల్లిగూడెం : మండలంలోని పట్టింపాలెం గ్రామంలో ఉపాధి కూలీల మధ్య సుందరయ్య చిత్రపటానికి ఉపాధి కూలీలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు మాట్లాడారు. కార్యక్రమంలో తమ్మిశెట్టి వెంకట సత్యనారాయణ, బొబ్బిలి సీతారామయ్య, కనకరాజు, వెంకటరత్నం, నీళ్ల వెంకటేశ్వరరావు, దాసరి జయమ్మ, మేక

పెనుమంట్రలో..

సత్యవతి, బొబ్బిలి గంగారత్నం, తానేటి అన్నవరం, కొమరపురి వెంకటలక్ష్మి, గౌరీ సావిత్రి పాల్గొన్నారు.

ఇటుకలగుంట గ్రామంలో మండల కన్వీనర్ పాలు పూరి సత్యనారాయణ, నవాబుపాలెం గ్రామ శాఖ కార్యదర్శి కండెల్లి విజయ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు కండెల్లి సోమరాజు, పాలుపూరి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాలుపూరి సత్యవతి, కండెల్లి రమేష్ బాబు, పాల్పూరి శ్రీనివాస్, మాగపాటి దుర్గారావు, ధనలక్ష్మి, కండెల్లి కమల కుమారి, రాపాక అనూష పాల్గొన్నారు.

ఆచంట : సుందరయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఎం మండల కార్యదర్శి పి.మోహన్ రావు అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు తోటపల్లి సత్యనారాయణ, తలుపూరీరి బుల్లబ్బాయి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆచంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షులు పారుపల్లి ఏసురత్నం సహాయ సహకారంతో డాక్టర్లు శివరంజని, జితేంద్ర, యశ్వంత్ చేతుల మీదగా గర్భిణులకు, బాలింతలకు, రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. సిపిఎం నాయకులు సిర్రా నరసింహమూర్తి, కుసుమే జయరాజు, బండి రంగారావు, చదలవాడ చంటిబాబు, ఇందుకూరి సూర్యనారాయణ రాజు, జోగి సత్యనారాయణ, బొర్రా ధర్మారావు, రొక్కాల దేవదానం పాల్గొన్నారు.

నరసాపురంలో..

తణుకు రూరల్ : పీడిత ప్రజల ఆశాజ్యోతి, అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీనియర్ నాయకులు కర్ణాటపు

వర్ధంతి కార్యక్రమాల్లో నేతలు

నరసింహారావు, అంబటి రామకృష్ణ కొనియాడారు. వేల్పూరు మినీ బైపాస్ రోడ్‌లో ఉన్న సుందరయ్య స్తూపం వద్ద ముందుగా పార్టీ పతాకాన్ని ఎగరవేసి, అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, యండమూరి నాగేంద్ర, విశ్వనాథం సుబ్బారావు, సారపల్లి రామకృష్ణ, ప్రమీల, రత్న మాణిక్యం, బళ్ల నాగలక్ష్మి, తాళ్ల శివమ్మ, మాధవి, కుడకా వీరభద్రరావు పాల్గొన్నారు.

తణుకురూరల్‌లో..

నరసాపురం: సుందరయ్య 40వ వర్ధంతి సభను స్థానిక మీరా గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కోరాడ బద్రి అధ్యక్షత వహించగా, ముందుగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం బృందం పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు పొగాకు పూర్ణ, పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు, నోములు కొండ, బూడిద జోగేశ్వరరావు, కోడి.లక్ష్మణ్, జి.అజాద్, పొన్నాడ మలేష్, పున్నాని అప్పలనాయుడు పాల్గొన్నారు.

పెనుగొండలో..

భీమవరం టౌన్ : సుందరయ్య అందరికీ ఆదర్శప్రాయుడు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇంజేటి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెంప గ్రామంలో ఉపాధి

భీమవరం టౌన్‌లో..

హామీ పని ప్రాంతంలో నిర్వహించిన సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడి నివాళి అర్పించారు. అనంతరం సిపిఎం ఆధ్వర్యాన మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంద్ర అమ్మాజీ, పోతినీడు అప్పారావు, సానబోయిన సావిత్రి, భవాని, కౌరు వెంకటేశ్వరరావు, ప్రేమ కుమారి, కుక్కల నరసింహమూర్తి, పోతినీడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

యలమంచిలి : సుందరయ్య వర్ధంతి సభలు చించినాడ, ఆర్యపేట, యలమంచిలి, కలగంపూడి, గుంపర్రు తదితర గ్రామాలలో సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, యుటిఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్


యలమంచిలిలో..


ఆచంటలో రోగులకు బ్రెడ్ అందజేస్తున్న నాయకులు

నాయకులు కేతా సూర్యారావు, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, వ్యకాస జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి, యుటిఎఫ్ జిల్లా నాయకులు పోలిశెట్టి క్రాంతి కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సరిపల్లి జయప్రభ, యుటిఎఫ్ మండల అధ్యక్షులు గుత్తిందీవి శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్ మాట్లాడారు. నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

పోడూరు : ప్రజలకోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం నాయకులు పిల్లి ప్రసాద్ అన్నారు. పోడూరు పండితవిల్లూరు, జిన్నూరు గ్రామాలలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బురాబత్తుల వెంకట్రావు, కాటూరి యాకోబు, మల్లుల రామారావు, జక్కంశెట్టి సత్యనారాయణ, మల్లులకొండమ్మ, కేతా నరసింహమూర్తి, వెంకన్న, కొప్పర్తి నరసింహమూర్తి, తాళబత్తుల గాంధీ, కేతా వెంకటేశులు, చివటపు ఆంజనేయులు పాల్గొన్నారు.

పెనుగొండ : కోట్లాది మందికి స్ఫూర్తి ప్రదాత సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పెనుగొండ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు నీలాపు ఆదినారాయణ, మాదాసు నాగేశ్వరరావు, పులిదిండి రామారావు, ఆర్.వెంకటేష్, వరహాల రెడ్డి పాల్గొన్నారు.

పెనుమంట్ర : మండలంలోని బ్రాహ్మణ చెరువు వద్ద సివిల్ సప్లై గోడం వద్ద సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కోడి శ్రీనివాసప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఆకుల హరేరామ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కోడి శ్రీనివాసప్రసాద్, మండల కమిటీ సభ్యుల కె.సుబ్బరాజు, గంటి ఆంజనేయులు, కుడుపూడి శ్రీరామ్‌చంద్ర, బొంతు


ఉండిలో..

నాగరాజు, మల్లుల శ్రీను, బొంతు నాగేశ్వరరావు, జుత్తగ ఏసు, బొక్క గణపతి పాల్గొన్నారు.

ఉండి: సుందరయ్య ఎంతోమందికి ఆదర్శమని చెరుకువాడ గ్రామ సర్పంచి కొండవీటి సాంబశివరావు అన్నారు. మండలంలోని చెరుకువాడ గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి చీరల శేషగిరి ఆధ్వర్యంలో కొండవీటి సాంబశివరావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ధనికొండ శ్రీనివాస్, రామకూరి వెంకటరత్నం, నిమ్మితి కిషోర్, పడమటి ఆంజనేయులు, మామిడాల మాణిక్యాలరావు, చీరల శ్రీనివాస్, పడమటి నాగేశ్వరరావు ఉన్నారు.

రాయలంలో పోషణ వాటిక భేష్
ప్రశంసించిన ఆర్‌డిఒ శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ప్రతి అంగన్వాడీ సెంటర్లలో పోషణ వాటికలలో ఆకుకూరలు, కూరగాయలు ఆర్గానిక్ పద్ధతిలో పండిస్తే అంగన్వాడీ సెంటర్లలో నిత్యం చిన్నారులకు అందించే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయల వల్ల పోషకాలు అందుతాయని ఆర్‌డిఒ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రాయలంలోని 5వ నెంబర్ సెంటర్లో ఉన్న పోషణ వాటిక సెంటర్‌ను ఆయన సందర్శించారు. సెంటర్లో ఉన్న ఆర్గానిక్ కూరగాయలు, ఆకుకూరలు పరిశీలించి సెంటర్ టీచర్ మహాలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. ఇదేవిధంగా ప్రతి సెంటర్లోనూ కూరగాయలు, ఆకుకూరలు పండించాలని, దీంతో గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సెంటర్లో ఉన్న గర్భిణులకు, బాలింతలకు ఆర్‌డిఒ చేతుల మీదగా అక్కడే పండించిన తోటకూర, ఆనపకాయలు, చుక్కకూర, పాలకూర, టమోటాతో పాటు పలు రకాల కూరగాయలను అందించారు. ఆయన వెంట ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీకాంతం, అనిల్‌కుమారి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు బహుమతి ప్రధానోత్సవం చేస్తున్న నిర్వాహకులు

జాతీయస్థాయి పోటీల్లో 'భువి కోరని భ్రమణం'కు బహుమతి

ప్రజాశక్తి - పాలకొల్లు

తెలుగు కళాసమితి విశాఖపట్నం వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన 14వ సాంఘిక నాటికల రచనల పోటీల్లో 'భువి కోరని భ్రమణం' నాటిక రచనకు ప్రత్యేక బహుమతి పొందింది. ఈ నాటికను జిల్లాలోని జిన్నూరు గ్రామానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, ఉపాధ్యాయులు తాళాబత్తుల వెంకటేశ్వరరావు రచించారు. ఈ నాటిక రచనకు మూల కథను ప్రముఖ కథా రచయిత ఆచళ్ల ఉమా మహేష్ అందించారు. విశాఖపట్నం కళాభారతిలో అత్యంత వైభవంగా జరిగిన రచనల పోటీ విజేతల బహుమతి ప్రధానోత్సవ సభలో రచయిత తాళబత్తుల వెంకటేశ్వరరావుకు బహుమతి అందజేసి జ్ఞాపిక రూ.5 వేల నగదు బహుమతి ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈసభలో తెలుగు కళాసమితి నిర్వాహకులు వైఎస్‌కెఎన్.స్వామి, మాజీమంత్రి దాడి వీరభద్రరావు, ప్రముఖ సినీ మాటలు రచయిత బుర్రా సాయి మాధవ్, ఆచార్య అప్పా జోస్యుల సత్యనారాయణ, రాయప్రోలు భగవాన్, డాక్టర్ డిఎస్ఎన్ మూర్తి, గోపరాజు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటక రచయిత తాళాబత్తుల వెంకటేశ్వరరావును కళాకారులు, కళాపరిషత్ ప్రతినిధులు అభినందించారు.

లైసెన్స్ తప్పనిసరి

మొగల్తూరు : వాహన చోదకులు నిబంధనలు ఉల్లంఘించి, సరైన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వై.నాగలక్ష్మి హెచ్చరించారు. మండలకేంద్రం మొగల్తూరులోని గాంధీబొమ్మ సెంటర్ ప్రాంతం జాతీయ రహదారిపై సోమవారం తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుములు విధించామని ఎస్ఐ తెలిపారు. ఆమె వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

వేసవి తరగతులు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - నరసాపురం

ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవిజ్ఞాన తరగతులలో భాగంగా సోమవారం పిల్లలకు కథలు చెప్పడం జరిగింది. పుస్తకాలు చదవడం నాకిష్టం కార్యక్రమం, క్యారమ్స్ ఆడించడం, వేమన పద్యాలు, తెలుగు టూ ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్‌లో శిక్షణ, యోగ క్లాసులు, గ్రహాలు ఉపగ్రహాలు, స్పేస్ గురించి అవగాహనా క్లాసు నిర్వహించారు. రిసోర్స్‌పర్సన్స్, శాస్త్రవేత్త సుబ్బారావు, స్కూల్ అసిస్టెంట్ గెల్లి శ్రీనివాస్, సిహెచ్.శ్రీనివాస్, భట్టిప్రోలు సత్యనారాయణ, సూర్యంబాబు పాల్గొన్నారు. తదనంతరం సమ్మర్ క్యాంపు విద్యార్థి రేషిక పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు సుప్రజా, సురేష్ పాల్గొని పిల్లలందరికీ కేకులు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యుకె.వనిత క్లబ్ సెక్రటరీ స్వర్ణలత, భరణి వెంకటరమణ, విజయ పాల్గొన్నారు. గ్రేడ్‌వన్ లైబ్రేరియన్ కెజెఎస్ఎల్.కుమారి పర్యవేక్షించారు.

తాడేపల్లిగూడెం : స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి వి.శ్రీనివాసరావు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ప్రత్తి వీరాస్వామి విద్యార్థులకు సైన్స్ పాఠ్యాంశాలు, మూఢనమ్మకాలను నమ్మవద్దని వివరించారు. కెవి.సత్యప్రకాష్ విద్యార్థులకు గ్రంథాలయంలో లభించే పుస్తకాలను చదివి మంచి విజ్ఞానవంతులు కావాలని సూచించారు. కొప్పెల్ల శ్రీనివాసరావు, ధరణి దేవి అనే స్త్రీ పాత్ర ద్వారా విద్యార్థులకు సమాజంలో రైతు, డాక్టర్, సైనికులు, అధ్యాపకులు చేసే సేవలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమంట్ర : మండలంలోని మార్టేరు శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. గ్రంథాలయ మాస్టర్ పిటి శివకుమార్ పిల్లలచేత విభిన్న ఆకృతులతో క్రాఫ్ట్ వర్క్ చేయించి ప్రదర్శించారు. పిల్లలచే వి లవ్ రీడింగ్ ప్రోగ్రాం కింద పుస్తక పఠనం చేశారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో బి.వాణి, కె.సంజన, డి.నేహశ్రీ, ఎ.సాయి కుమార్, ఎం.దేవి, టి.హసిని, పి.నిహారిక, వి.వెంకటేష్ పాల్గొన్నారు.

ఆస్తి కోసం తోబుట్టువు వేధింపులు..

పోలీస్ స్టేషన్‌లోనూ న్యాయం జరగలేదు
పిజిఆర్ఎస్‌లో మహిళల ఆవేదన

ప్రజాశక్తి - ఉండి

రక్షణ కల్పించాల్సిన తోడబుట్టిన వాడే ఆస్తి కోసం తమను కత్తితో చంపడానికి ప్రయత్నించాడని మండలంలోని చిన్నపుల్లేరు గ్రామానికి చెందిన తానుకొండ సత్యనారాయణ కుమార్తెలు సత్యవతి, విజయనిర్మల సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి ఫిర్యాదుదారులు అందించిన సమాచారం మేరకు తమకు వివాహ సమయంలో పసుపు కుంకుమగా తమ తల్లి మా అక్కాచెల్లెళ్లు ఇద్దరికీ చెరొక 26 సెంట్లు భూమి ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన భూమిని మేము పూడ్చుకోవడం జరిగిందని, ఆ స్థలంలో తమ సోదరుడు తానుకొండ వెంకట రామారావు మమ్మల్ని అడిగి చాలా కాలం క్రితం గడ్డివాము వేసుకున్నారన్నారు. ప్రస్తుతం అవసరాల నిమిత్తం ఆ స్థలం నుంచి గడ్డివామును తీయమని అడగగా తీసేస్తానంటూ పలుమార్లు దాటవేత ధోరణి పాటిస్తున్నాడని స్థానిక గ్రామ పెద్దలకు ఫిర్యాదు చేయగా వారి సమక్షంలో తీసివేస్తానని చెప్పి తీయలేదని, తీరా గట్టిగా అడగగా కత్తి తీసుకుని వచ్చి తమపై దాడికి ప్రయత్నించాడన్నారు. దాడి నుంచి తప్పించుకుని పారిపోయామని, కనిపిస్తే చంపేస్తానంటూ కత్తితో బెదిరిస్తూ తిరుగుతున్నాడని, తమకు మా సోదరుడు వెంకట రామారావు నుంచి ప్రాణ రక్షణ కల్పించి, తమ తల్లి ఇచ్చిన ఆస్తిని తమకు చెందేటట్లు చేయాలని వారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. చలించిన అధికారులు వెంటనే న్యాయం చేస్తామని తమకు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

జిఒ 4పై పునరాలోచించాలి
తహశీల్దార్‌కు విఆర్ఒల వినతి


వినతిని అందజేస్తున్న విఆర్ఒలు

కాళ్ల : జిఒ నెంబర్-4పై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని, ఒక సచివాలయానికి ఒక విఆర్ఒ ఉండేలా నిర్ణయం తీసుకోవాలని మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు కోరారు. కాళ్ల తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఒలు తహశీల్దార్ జి.సుందర్ సింగ్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విఆర్ఒ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం పనిచేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలను జనాభా ప్రాతిపదికన క్లస్టర్ విధానం తీసుకొచ్చి రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా నిర్ణయిస్తూ, ఒక సచివాలయానికి ఒక విఆర్ఒను, మరొక సచివాలయానికి సర్వేయర్‌ను కేటాయిస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2019 ముందు వరకు ఉన్న రెవెన్యూ క్లస్టర్ విధానంలో ఒక రెవెన్యూ విలేజ్‌కి ఒక విఆర్ఒ ఉండే విధంగానైనా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల విఆర్ఒల సంఘం నాయకులు ఎన్.సీతారాం, కెనడీ, శివ, సుధాకర్, సాయి, సుబ్రహ్మణ్యం, ప్రశాంత్, శిరీష, రామ, రేవతి, హుస్సేన్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించాలి : జెసి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో నిత్యవసర సరుకుల ధరలు నియంత్రణలో ఉండేలా తగుచర్యలు తీసుకోవాలని జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం నిత్యవసర సరుకుల ధరలు నియంత్రణలో భాగంగా జిల్లాలోని వివిధ వర్తక సంఘాలు, సివిల్ సప్లయిస్, మార్కెటింగ్ అధికారులతో బియ్యం, పప్పులు, వంట నూనెలు, కూరగాయలపై సమీక్ష నిర్వహించారు. బహిరంగ మార్కెట్లో నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలు పెరుగుదలను నియంత్రించి డిమాండ్‌కు తగ్గట్టుగా స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో నిత్యవసర సరుకుల ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్తకులు వారి వద్ద ఉన్న స్టాకును వెంటనే భారత ప్రభుత్వం వారి వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ ఎడి సునీల్ కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆర్.దేవానంద కుమార్, సిపిఒ కె.శ్రీనివాసరావు, ఎఎస్ఒఎం.రవిశంకర్, డిఎస్ఒఎన్ సరోజ, భీమవరం రైతు బజార్ ఎస్టేట్ అధికారి పిపి.కళ్యాణ్, జిల్లాలోని వివిధ వర్తక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దేశాలమ్మ జాతర

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలోని లాకు దిగువ వేంచేసియున్న దేశాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాత్రి 8 స్టేజీలపై 11 ప్రోగ్రాంలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆలయ పరిసరాల్లో భారీ లైటింగ్ అమర్చారు. అర్ధరాత్రి భారీగా బాణాసంచా కాల్చారు. జాతర సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

IN THE COURT OF THE VII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT OF ELURU, W.G.Dt

F.C.O.P.No. 27/2025

Between:

Pericherla @ Ramayanam Mani Deepika ...Petitioner

And

Pericherla Vasu ...Respondent

Respondent :

Pericherla Vasu, S/o. Apparao, Hindu, male, Aged about 42 yrs, Saftware Employee, R/o. D.No: 1-64/1, Rachuru Village, unguturu Mandal, Eluru Dt.

మీరు పైన తెలిపిన F.C.O.P 27/2025 లో పైన తెల్పిన ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు పైన తెల్పిన VII Addi District Family జడ్జి ఏలూరు వారి కోర్టు వారి యొక్క ఉత్తర్వుల ప్రకారం మీకు **ది. 22-05-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరు కావలెను. లేని యెడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

T. Vikash,
Eluru — Advocate, Eluru
Dt: 19-05-2025 — Cell: 94922 62919

ప్రకటన

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No. 277/2024

Between:

వాది : నందనపునీడి తులసిరత్నం

మరియు

ప్రతివాది : తోట హరి సత్యనారాయణ

ప్రతివాది : తోట హరి సత్యనారాయణ, C/o. రాజేశ్వరరావు, D.No. 18-3-1-19, Opposite building of Med-plus Medical stores, ఉండ్రాజవరం రోడ్డు, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534211.

పై నెంబరు దావా గ్రంధము నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు నోటీస్లు మరియు దావాలో సమన్లు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అనగా పేపర్ ప్రకటన ద్వారా నోటీస్లు శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. కావున ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజుల లోగా కోర్టు వారి ఎదుట హజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// BY ORDER //

ఇందుకూరి వెంకట నరసింహరాజు
తణుకు — వాది తరపు న్యాయవాది
ది. 18-05-2025 — తణుకు
సెల్ నెం: 99481 93227

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి ఏలూరు వారి కోర్టులో

I.A.No. 412/2024 in O.S.No. 83/2015

బిట్వీన్: -

కూనలక్ష్మి మరియు వగైరాలు ...పిటీషనర్లు/1.3 to 5 ప్రతివాదులు

మరియు

కె. హరినాధబాబు మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు/వాది/02

పై నెంబరు గ్రంధమును పిటీషనర్లు, రెస్పాండెంట్ల పై దావా షెడ్యూలు దాఖలా ఆస్థిపై **ది. 7-04-2012వ తేదిన** జరిగిన Sale Agreement ను Rescission చేయవలసినదిగా పై కోర్టులో దాఖలు చేసియున్నారు. దానిపై 4 to 6 రెస్పాండెంట్లు అయిన

R4. కూన విజయకుమార్, S/o. (లేటు) రాము, D.No. 672, పోణంగిరోడ్, YSR కాలనీ, 13 th రోడ్, ఏలూరు, ఏలూరు జిల్లా, A.P.

R5. పొట్ట శ్రీదేవి, D/o. (లేటు) రాము, D.No. 672, పోణంగిరోడ్, YSR కాలనీ, 13 th రోడ్, ఏలూరు, ఏలూరు జిల్లా, A.P.

R6. గుడవర్తి హిమబిందు, D/o. (లేటు) రాము, D.No. 672, పోణంగిరోడ్, YSR కాలనీ, 13 th రోడ్, ఏలూరు, ఏలూరు జిల్లా, A.P.

అనువారలకు ఏ విధమైన అభ్యంతరములు ఉన్న ఎడల **ది.16-06-2025వ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

శ్రీ పర్వతనేని పూర్ణచంద్రజోషి
ఏలూరు — న్యాయవాది
తేది: 19-05-2025 — ఏలూరు - 2
సెల్: 98481 73333